జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండలం రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967



రంగారెడ్డి | ఆదివారం 11 అక్టోబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 83 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com


# పుడమి పూల సింగిడి.. జాన పదాల సవ్వడి



రంగురంగుల పూలు.. జానపద గీతాలు.. సందడిగా వీధులు.. చీరకట్టులో మెరిసిన మహిళలు.. వెరసి శనివారం ఎంగిలి పువ్వు బతుకమ్మ ఉత్సవాలు నగరంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. బంతి, చామంతి, గునుగు, తంగేడు.. తదితర పూలను ఒక్కచోట చేర్చి.. అందంగా పేర్చి.. ఒక్కేసి పువ్వేసి.. అంటూ మహిళలు భక్తితో ఆడిపాడారు. తెలంగాణ భవన్, రవీంద్రభారతి, ఇందిరాపార్కు, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున వేడుకలు నిర్వహించారు.





# పల్లె ప్రజలకు కార్పొరేట్ వైద్యం



చేవెళ్లలో ఆర్ఎక్స్‌పర్ట్ డిజిటల్ ఈ-క్లినిక్స్ సేవలు

పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రం ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి

# స్వర్గీయ రాగం సుజాత యాదవ్ జయంతి సందర్భంగా మెగా బతుకమ్మ

## విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్ల ప్రధానం.

శేరిలింగంపల్లి,అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్... పిజెఆర్ స్టేడియంలో రాగం సుజాత నాగేందర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ రాగం సుజాత యాదవ్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన మెగా బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా,పండుగ వాతావరణాన్ని తలపించేలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు,ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ,రాష్ట్ర యాదవ కురుమ కో-ఆపరేటివ్ కార్పొరేషన్



# అపోలో మెడికల్ కాలేజ్ గ్రాడ్యుయేషన్ డే

## వైద్య విద్యార్థులకు పట్టాలు ప్రదానం




## వైద్య విద్యార్థులకు పట్టాలు ప్రదానం

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో యూజీ, పీజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలు జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ భవనం వెంకట్రామ్ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ కార్డియాలజిస్ట్,కేర్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, సింధు హాస్పిటల్స్ కార్డియాలజీ కన్సల్టెంట్ ఒ మెంటార్ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ బీ సోమరాజు విద్యార్థులకు డిగ్రీ పట్టాలు, బంగారు



# బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన పిఏసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడపడుచులందరికి ఎంగిలి పూల బతుకమ్మ పర్వదిన శు భాకాంక్షలు తెలియచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. చందానగర్ డివిజన్ పరిధిలోని పిజెఆర్ స్టేడియం లో బతుకమ్మ పర్వదినం సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు మాజీ చైర్ పర్సన్ రాగం సుజాత యాదవ్ జయంతి సందర్భంగా రాగం సుజాత నాగేందర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అసోసియేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన మెగా బతుకమ్మ సంబరాల కార్యక్రమంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి. హనుమంత రావు,మాజీ ఎమ్మెల్యే, మాజీ మహిళా కమిషన్ చైర్పర్సన్ త్రిపురనేని వెంకటరత్నం,తాజా మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, జగదీశ్వర్ గౌడ్,నార్నె శ్రీనివాస రావు,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి



ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ వేడుకలను ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరేకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... బతుకమ్మ' పండుగను తెలంగాణ రాష్ట్రంలో భాద్రపదమాసం అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ బతుకమ్మ (గౌరమ్మ) పండుగ లేదా సద్దుల పండుగ చివరి రోజు జరుపుకుంటారు అని,తెలంగాణ ఆడబిడ్డలందరికీ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడబిడ్డలందరికి



ఎంగిలి పూల బతుకమ్మ పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.అదేవిధంగా పిజె ఆర్ స్టేడియంలో శనివారం అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ,నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, మహిళ సోదరీమణులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ రాగం సుజాత యాదవ్ జయంతి సందర్భంగా మెగా బతుకమ్మ సంబరాలు

**విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్ల ప్రధానం.**

శేరిలింగంపల్లి,అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్... పిజెఆర్ స్టేడియంలో రాగం సుజాత నాగేందర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ రాగం సుజాత యాదవ్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన మెగా బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా,పండుగ వాతావరణాన్ని తలపించేలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు,ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ,రాష్ట్ర యాదవ కురుమ కో–ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం రఘునాథ్ యాదవ్,ఉమెన్ కమిషన్ మాజీ చైర్పర్సన్ త్రిపురాన వెంకటరత్నం, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్,హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్,చందానగర్ సీఐ శ్రీధర్ పురప్రముఖులు, సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.ముందుగా స్వర్గీయ రాగం సుజాత యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన అనంతరం, దుర్గాదేవి మాతకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి.. రంగురంగుల పూలతో అలంకరించిన భారీ బతుకమ్మ వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సంబరాల్లో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, వారి సతీమణి రాగం జాగృతి సాయి యాదవ్ గారు మరియు రాగం అభిషేక్



యాదవ్ పాల్గొని బతుకమ్మ ఆడి విద్యార్థుల్లో జోష్ నింపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తన సతీమణి గురించి మాట్లాడుతూ.. మే 9, 1996 నుండి దాదాపు 30 ఏళ్ల పాటు నా జీవితంలో తోడుగా,ప్రజా సేవలో అండగా నిలిచిన రాగం సుజాత యాదవ్ ఇక లేరనే బాధ మాటల్లో చెప్పలేనిది.వారికి అత్యంత ఇష్టమైన బతుకమ్మ పండుగను జయంతి రోజున ఇంత ఘనంగా నిర్వహించడం వారి ఆత్మకు శాంతిని చేకూరుస్తుందని.. తన కోరిక మేరకు నా మిగిలిన జీవితం ప్రజా సేవకే అంకితం చేస్తానని భావోద్వేగంగా అన్నారు.మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు విద్యార్థులతో కలిసి బతుకమ్మ డీజే స్టెప్పులు వేసి సందడి చేశారు. అనంతరం మాట్లాడుతూ.. సుమారు 5000 మందికి పైగా భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి, కనీ వినీ ఎరుగని రీతిలో కార్యక్రమాన్ని నిర్వహించిన రాగం నాగేందర్ యాదవ్ గారిని కొనియాడుతూ.. ఈ మెగా బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్



రికార్డుల్లో నమోదైనా ఆశ్చర్యం లేదని పేర్కొన్నారు.కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ముందుగా బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలియజేస్తూ.. కృతజ్ఞతలు తెలిపారు.అలాగే శేరిలింగంపల్లి మండల రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్ఎన్.ఏ.ఆర్. పవన్ కుమార్,వారి బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా అసోసియేషన్ అభివృద్ధి కోసం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు రూ.1,00,000/- (లక్ష రూపాయలు) చెక్కును అసోసియేషన్ వారికి అందజేశారు.ఈ కార్యక్రమాన్ని యువ నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ గారు స్పాన్సర్ చేయగా, ఎల్ఎన్, ఏ.ఆర్. పవన్ కుమార్ ఆధ్వర్యంలోని శేరిలింగంపల్లి మండల రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వారు నిర్వహించారు.

# పోలీసులు ప్రజలకు ఉన్న సంబంధాలు కొనసాగించాలి

**శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పత్రే కీలకం**

**తాండూర్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఎస్పి**

**తాండూరు అక్టోబర్ 10 ప్రజా జ్యోతి :-** పోలీసులు ప్రజలకు ఉన్న సంబంధాలను నిరంతరం కొనసాగించడంతోనే కేసుల విషయంలో పురోగతి సాధిస్తామని తాండూర్ డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య సూచించారు. శనివారం రోజు తాండూరు సబ్ డివిజన్ పరిధి గౌతాపూర్ గ్రామ శివారులోని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరణ్ కోట్, పెద్దేముల్, బషీరాబాద్, యాలాల మండలంలోని పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల పురోగతిని సాధించడంతోపాటు ప్రజలకు పోలీసులకు ఉన్న సంబంధాలు నిరంతరం కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులకు అవసరమైన మేరకు పోలీసులు





సహకరించాలని సూచించారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు కేసులకు సంబందించిన రికార్డులను నమోదు చేయడం వంటి వాటిపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని సిఐ ని ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలల్లోని ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమ రవాణాలో భాగంగా గంజాయి మాదకద్రవ్యాల నియంత్రణపై పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉందని ప్రస్తుతం ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు



అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల రిత్యా ఇసుక తరలింపును అడ్డుకోవలసిన అవసరం ఉందన్నారు. అత్యధికంగా ఇసుక తరలించడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి రానున్న వేసవిలో తీవ్ర నీటి సమస్య వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు.ప్రస్తుతం శాంతిభద్రతల విషయంలో సక్సెస్ సాధించామని పోలీసు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్ ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**సీఎంఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు**

**బోయిన్‌పల్లి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సీఎంఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ జానపద సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చామకూర సౌజన్య రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ చామకూర సౌజన్య రెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ ఐ. అనురాధ ముఖ్య అతిథులుగా హాజరై వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి బతుకమ్మ, దాండియా నృత్యాల్లో పాల్గొని సందడి చేశారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను తయారు చేసి పాఠశాలకు తీసుకువచ్చారు. దీంతో పాఠశాల ప్రాంగణం పూల బతుకమ్మలు, సంప్రదాయ అలంకరణలతో కళకళలాడింది. తెలంగాణ సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన విద్యార్థినులు బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాలు చేశారు. చిన్నారులు ప్రదర్శించిన దాండియా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కృత్రిమ నీటి కొలనులో



బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ ఎస్.కె. రెడ్డి, సీఎంఆర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సునీత ధూళిపాళ, సీఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ నుస్రత్ తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.



# ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఎల్‌బీనగర్‌లో బీఆర్ఎస్ శాంతియుత నిరసన

**ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**





**ఎల్‌బీనగర్, అక్టోబర్ 10** ప్రజా జ్యోతి దేశవ్యాప్తంగా ఓట్ చోరీపై వ్యక్తమవుతున్న ఆందోళనలకు మద్దతుగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎల్‌బీనగర్ చౌరస్తాలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ నాయకులు శాంతియుత నిరసన చేపట్టారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (ా×=) పారదర్శకంగా జరగాలని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, జక్కిడి రఘువీర్ రెడ్డి మహిళా నాయకురాళు ్ల, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

# శివ శంకర మహామాయే అలయంలో భాద్రపద మాస అమావాస్య పూజలు





**ఉప్పల్,అక్టోబర్ 10, ప్రజా జ్యోతి :** శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం, ఉప్పల్ లో భద్రపద మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పాజి బలవంత చారి,బిక్షపతి,రాజగోపాల చారి,శ్రీనివాస్,మధు,విజయ్,చోల్లేటి శ్రీనివాస్,శ్రీధర చారి పాలేర్ల గోపి,శామీర్ పేట హనుమంత్ రెడ్డి,మామిళ్ళ మల్లేష్,సాగు నగేష్, కృష్ణారెడ్డి,ఏసురి యాదగిరి జగన్,నర్సింహా రెడ్డి అభిరామా,కృష్ణ, గురువయ్య గౌడ్,నవీన్,ముడుగొండ రావి,,ప్రవీణ్ రెడ్డి,నర్సింహా చారి, తీగ విట్టల్ రావు కొత్తకొండ రమేష్ మహేష్ జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్ గోపి చారి,పసుపు నేటి రమేష్,వెంకటయ్య,కుమార్,భాస్కర్ చారి,నవీన్ గౌడ్ రాజు,సందీప్,మహేష్ కుమార్,ప్రశాంత్ కుమార్ పవన్ కుమార్,భవాని శంకర్,సంతోష్ కుమార్ లక్ష్మణ్,సంతోష్ కుమార్ బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్ గణేష్ గౌడ్,యది గౌడ్ వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# మహాలయ అమావాస్య సందర్భంగా అన్నదానం





**బోయినపల్లి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** మహాలయ అమావాస్యను పురస్కరించుకుని న్యూ బోయినపల్లి బాపూజీనగర్‌లోని శ్రీ దేవి నల్లపోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులతో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రకాష్ బాంటియా, దాతలు దేవేందర్ రెడ్డి, శ్యామ్, ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్, అజిత్ కళ్యాణ్, పుట్టి నర్సింహ, శ్రీకాంత్, రామారావు, మారుతీ గౌడ్, మోని భారద్వాజ్, శంకర్, మహేష్, బాబురాజ్, శేఖర్ యాదవ్, శేఖర్ గౌడ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# తాడ్‌బండ్ వీరాంజనేయస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు





**బోయిన్ పల్లి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ శ్రీ తాడ్‌బండ్ వీరాంజనేయస్వామి దేవస్థానంలో ఈ నెల 12వ తేదీ సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం ఉదయం 9 గంటలకు దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో హుండీ లెక్కింపు ప్రారంభం కానుంది. భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలను సంబంధిత అధికారులు, దేవస్థాన సిబ్బంది సహకారంతో పారదర్శకంగా లెక్కించనున్నారు. ఈ కార్యక్రమం భక్తుల సమక్షంలో నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# మహిళల ఆరోగ్యం.. నిర్లక్ష్యం వద్దు!

**హార్మోన్ల సమస్యల నుంచి మెనోపాజ్ వరకు..**
**చిన్నపాటి లక్షణాలనూ గుర్తించాలి..**
**అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించాలి**



**రాంపల్లి, తేదీ అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** మహిళల ఆరోగ్యం అనేది గర్భధారణకే పరిమితం కాదు. బాల్యం నుంచి కౌమార దశ, గర్భధారణ, మధ్య వయస్సు, మెనోపాజ్ వరకు ప్రతి దశలోనూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. నెలసరి సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, పీసీఓఎస్, సంతానలేమి వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, సరైన సమయంలో వైద్య సలహా తీసుకోవాలని సీనియర్ గైనకాలజిస్ట్, లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ దీప్తి దండమూడి సూచిస్తున్నారు. మహిళలు కుటుంబ బాధ్యతల్లో నిమగ్నమై తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం సరికాదని, నెలసరిలో అసాధారణ మార్పులు, అధిక రక్తస్రావం, తీవ్రమైన కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని ఆమె పేర్కొంటున్నారు. యువతుల్లో కనిపించే పీసీఓఎస్ సమస్యను సరైన వైద్య సలహా, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమమైన వ్యాయామంతో నిర్వహించుకోవచ్చని తెలిపారు. గర్భధారణకు ముందస్తు వైద్య పరీక్షలు, గర్భధారణ సమయంలో క్రమం తప్పని ఆరోగ్య పర్యవేక్షణ తల్లి, బిడ్డ ఆరోగ్యానికి దోహదపడతాయని వివరించారు. సంతానలేమి సమస్య ఎదురైనప్పుడు భార్యాభర్తలిద్దరూ వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని సూచించారు. కొన్ని గైనకాలజీ సమస్యలకు తగిన రోగుల్లో లాపరోస్కోపిక్ శస్త్రచికిత్స ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. అలాగే, మెనోపాజ్ సమయంలో వేడి ఆవిర్లు, నిద్రలేమి, రాత్రిపూట చెమటలు వంటి లక్షణాలు కనిపించవచ్చని, అవి రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తే వైద్య సలహా తీసుకోవాలని పేర్కొన్నారు. మహిళలు తమ ఆరోగ్య సమస్యలను దాచిపెట్టకుండా, స్వయంగా మందులు వాడకుండా, వైద్యుల సూచనల మేరకు చికిత్స పొందాలి. మహిళ ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యానికి పునాది అని డాక్టర్ దీప్తి దండమూడి సూచిస్తున్నారు.

# అపోలో మెడికల్ కాలేజ్ గ్రాడ్యుయేషన్ డే

## వైద్య విద్యార్థులకు పట్టాలు ప్రదానం






**శేరిలింగంపల్లి,అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో యూజీ, పీజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలు జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ భవనం వెంకట్రామ్ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ కార్డియాలజిస్ట్,కేర్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, సింధు హాస్పిటల్స్ కార్డియాలజీ కన్సల్టెంట్ ఌ మెంటార్ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ బీ సోమరాజు విద్యార్థులకు డిగ్రీ పట్టాలు, బంగారు పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ప్రతాప్ సీ రెడ్డి భారతదేశంలో ప్రైవేట్ ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. అత్యాధునిక వైద్య సేవలను దేశంలో అందుబాటులోకి తెచ్చారన్నారు. ఆ తర్వాత వచ్చిన అనేక సంస్థలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. మాతృత్వ అనుభవం తాదాత్మ్యం,నాయకత్వం, మనుషులను నడిపించే సామర్థ్యాన్ని కూడా పెంపొందిస్తుందని తెలిపారు. 1950 నాటి హారిసన్స్ ప్రిన్సిపల్స్ ఆఫ్ ఇంటర్నల్ మెడిసిన్' మొదటి ఎడిషన్ అందించిన జ్ఞానం అద్భుతమన్నారు. ఒక వైద్యుడికి సాంకేతిక నైపుణ్యం, శాస్త్రీయ పరిజ్ఞానం,మానవీయ దృక్పథం అనే లక్షణాలు అవసరమన్నారు. నేడు సాంకేతికత,కృత్రిమ మేధ పరిజ్ఞానాన్ని మరింత సులభతరం చేసి, సాంకేతిక నైపుణ్యాల అభ్యాసాన్ని వేగవంతం చేశాయన్నారు. కానీ మానవీయ దృక్పథానికి ఏదీ సాటిరాదన్నారు. మనం కేవలం వ్యాధిని మాత్రమే కాదు, దాని వెనుక ఉన్న మనిషిని,వారి పరిస్థితులను, భయాలను, ఆత్మగౌరవాన్ని అవసరాలను గుర్తించాలన్నారు. వైద్యం అనేది ఒక విశేష అవకాశం అన్నారు. బాధ్యత, కర్తవ్యం. ధైర్యం, వినయం, వివేకంతో వైద్యం చేయాలన్నారు. తప్పులను అంగీకరించేందుకు రెండో అభిప్రాయం తీసుకునేందుకు ధైర్యం, అనిశ్చితిని ఒప్పుకునే వినయం, ఏం చేయగలమో? మాత్రమే కాక ఏం చేయాలో కూడా తెలుసుకునే వివేకం కలిగి ఉండాలన్నారు. ఆరోగ్య సంరక్షణ అనేది ప్రతి రోగికీ, ఆసుపత్రి బృందంలోని ప్రతి సభ్యుడికీ గౌరవం, సంరక్షణ లభించేలా, కరుణతో, సమానత్వంతో కూడినదిగా ఉండాలన్నారు. రోగితో సంభాషణ మీ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుందన్నారు. ప్రతి విజయం మీ వినయాన్ని,ప్రతి క్లిష్టత మీ నిజాయితీని, ప్రతి నిస్సహాయ రోగి మీ కరుణను పరీక్షిస్తారన్నారు. 'నిరంతరం నేర్చుకోండి, ఒక బృందంగా పని చేయండి, రోగులకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వండి, 'నేను దేని కోసం గుర్తుండిపోవాలి?' అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి' అని అన్నారు. ఈ సందర్భంగా అపోలో నాలెడ్జ్ సీఈఓ శివరామకృష్ణన్ మాట్లాడుతూ నిరంతరం నేర్చుకోవడం అలవర్చుకోవాలన్నారు. ఈ కాలంలో ఆ అభ్యాసంలో సాంకేతికత కూడా తప్పనిసరిగా భాగం కావాలన్నారు. కృత్రిమ మేధ సాధిస్తున్న వేగవంతమైన పురోగతి ఆరోగ్య సంరక్షణ రంగాన్ని సమూలంగా మారుస్తుదిన్నారు. ఆ వేగాన్ని అందుకోవాలన్నారు. కృత్రిమ మేధ ఇక శాశ్వతంగా మనతోనే ఉండబోతోందన్నారు. సాంకేతికతను స్వీకరించండి,నిరంతరం నేర్చుకోండి, మరింత మెరుగైన ఆరోగ్య సంరక్షణ అందించడానికి దానిని వినియోగించండి అని అన్నారు. ఈ సందర్భంగా అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ డీన్ డాక్టర్ కే మనోహర్ మాట్లాడుతూ 34 మంది ఎంబీబీఎస్ గ్రాడ్యుయేట్లు ఫస్ట్ క్లాస్ మార్కులు సాధించారని చెప్పడం ఎంతో గర్వంగా ఉందన్నారు. 45 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులలో 42 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. అందులో 14 మంది ఫస్ట్ క్లాస్ ఆనర్స్ సాధించడం ఒక అద్భుతమైన ఘనత అన్నారు. ఈ సందర్భంగా అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సీఓఓ అపర్ణా రెడ్డి మాట్లాడుతూ... అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ హైదరాబాద్ స్నాతకోత్సవం, 2020 అండర్ గ్రాడ్యుయేట్ బ్యాచ్, 2022 పోస్ట్ గ్రాడ్యుయేట్ బ్యాచ్ విద్యార్థుల విజయాలను ఘనంగా వేడుక చేసుకుంటున్నామన్నారు .ప్రతిభావంతులైన వైద్యులుగా రూపాంతరం చెందడాన్ని చూడటం ఎంతో గర్వకారణమన్నారు. వృత్తిపరమైన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న తరుణంలో కరుణ, మానవత్వాలను మార్గదర్శకాలుగా చేసుకుని వైద్యులుగా,పరిశోధకులుగా, భవిష్యత్తు ఆరోగ్య సంరక్షణ నాయకులుగా రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. కలలను ధైర్యంతో సాకారం చేసుకుంటూ,తమ కుటుంబాలకు,సంస్థకు మంచి పేరు తీసుకురావాలని,సమాజంలో ఒక అర్థవంతమైన మార్పును తీసుకురావాలని కోరారు. సీనియర్ ఫిజిషియన్ దివంగత డాక్టర్ కేవీఆర్ ప్రసాద్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన డాక్టర్ కేవీఆర్ ప్రసాద్ మెమోరియల్ గోల్డ్ మెడల్'ను కుమారి వెల్లూరు శర్వన్ రమ్యకు అందజేశారు.

# మేరే సప్నో కా భారత్ --చిత్ర సేవ తో విద్యార్థుల్లో సృజనాత్మకతకు ప్రోత్సాహం:

**బీజేపీ ఎమ్మెల్సీ శాసనమండలిలో ఉప పక్షనేత మల్క కొమరయ్య**
**గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చక్కని వేదిక**
**విద్యార్థులు నేడు కనే కలలే రేపటి వికసిత భారత్‌కు పునాదులు**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంపొందించడమే లక్ష్యంగా మేరే సప్నో కా భారత్ -- చిత్ర సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీజేపీ ఎమ్మెల్సీ, తెలంగాణ శాసనమండలిలో బీజేపీ ఉప పక్షనేత, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సేవా సంకల్ప్ అభియాన్ రాష్ట్ర కమిటీ సమన్వయకర్త మల్క కొమరయ్య తెలిపారు. పిల్లలు నేడు కనే కలలే రేపటి వికసిత భారత్‌కు పునాదులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా శనివారం నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్)లో నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను మల్క కొమరయ్య పర్యవేక్షించారు. ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 60కి పైగా పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ అంశాలపై తమ సృజనాత్మక ఆలోచనలను చిత్రాల ద్వారా,ప్రసంగాల ద్వారా విద్యార్థులు వ్యక్తపరిచారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మల్క కొమరయ్య మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చక్కని వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. చిత్రలేఖనం, వక్తృత్వ పోటీల ద్వారా దేశ భవిష్యత్తుపై తమ ఆలోచనలు, ఆకాంక్షలను విద్యార్థులు స్వేచ్ఛగావ్యక్తపరచవచ్చన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో యువత, విద్యార్థుల భాగస్వామ్యం కీలకమని ఆయన అన్నారు. నాణ్యమైన విద్య, శాస్త్రసాంకేతిక అభివృద్ధి,పరిశుభ్రత,సమాన అవకాశాలకు ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచించారు. పోటీల్లో బహుమతులు గెలుచుకోవడం కంటే కొత్త విషయాలను నేర్చుకోవడం, సృజనాత్మకతను పెంపొందించుకోవడం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం ముఖ్యమని మల్క కొమరయ్య పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పాఠశాలల యాజమాన్యాలు ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,




నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూము వీరేందర్ గౌడ్,బీజేపీ టీచర్స్ సెల్ కో-కన్వీనర్ శివరామకృష్ణ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య

## ఆత్మహత్య చేసుకున్న పూజ



**కొత్తూరు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో పూజ (25) అనే వివాహిత 10.10.2026 తెల్లవారుజామున చీరతో సీలింగ్ రాడ్ కి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు పూజకు 30.06.2023న వడ్ల శివకుమార్ చారితో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వీరికి 22 నెలల కుమారుడు ఉన్నాడు. వీరు గూడూరు గ్రామంలో నివాసం ఉంటున్నారు. 09.10.2026 రాత్రి గుమ్మడికాయ విషయంలో మృతురాలికి, కుటుంబ సభ్యుడైన శివప్రసాద్‌కు మధ్య గొడవ జరిగినట్లు తెలిసింది. అనంతరం భర్త శివకుమార్ చారి ఇంటికి ఆలస్యంగా చేరుకోగా, తలుపులు లోపలి నుంచి మూసి ఉండటంతో బయటే కారులో నిద్రించాడు. తెల్లవారుజామున చిన్నారి ఏడుపు వినిపించడంతో తలుపు తెరిచి చూడగా,పూజ ఇంట్లోని రేకుల పైకప్పుకు చీరతో ఉరివేసుకుని కనిపించింది. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తండ్రి తన కూతురు మృతిపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని, భర్త ఆలస్యంగా ఇంటికి రావడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని తెలిపారు. 10.10.2026 మృతురాలి తండ్రి దున్నడిగళ్ల ప్రభాకర్ చారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అమావాస్య అన్నదానం





**బోయిన్‌పల్లి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి హస్మత్‌పేట్ అంబేద్కర్ చౌరస్తాలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్నప్రసాద కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా ఆర్యవైశ్య సంఘం నిరంతరం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. అన్నదానం మహాదానమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ హరినాథ్, ఆర్యవైశ్య సంఘం బోయిన్‌పల్లి అధ్యక్షుడు గందే గౌరీ శంకర్ గుప్తా, కార్యదర్శి తట్టిపల్లి శ్యాంసుందర్ గుప్తా, ఖజాంచి బొమ్మ శ్రీనివాస్ గుప్తా, వాసవి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల అశోక్ గుప్తా, కార్యదర్శి కందూరి నాగిశెట్టి గుప్తా, ఖజాంచి గందే రామకృష్ణ గుప్తా, మహిళా సంఘం అధ్యక్షురాలు పబ్బ నాగరాణి, వ్యవస్థాపక అధ్యక్షురాలు గందే ఉమాదేవి, ఖజాంచి మఖం వాణి, ప్రాజెక్ట్ చైర్మన్ ఎలకంటి సత్యమూర్తి, వైస్ చైర్మన్ ఎలకంటి పూర్ణచందర్, వల్లబ్, హరిబాబు, మురారి శెట్టి శేఖర్, పత్తి సతీష్, బచ్చు సతీష్, బొమ్మ నవీన్, కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఘాట్‌ను సందర్శించి సమస్యలను పరిశీలించిన ముద్దం నర్సింహ యాదవ్



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని బతుకమ్మ ఘాట్‌ను మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలించారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో మహిళలు, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్ వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఘాట్ పరిసరాల్లో పారిశుద్ధ్యం, విద్యుత్ లైటింగ్‌తో పాటు ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని పేర్కొన్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ హరినాథ్, ఐలేష్, మధుకర్, శ్రీనివాస్ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 205వ అన్నదాన కార్యక్రమం

## ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం శనివారం 205వ వారానికి చేరుకుని అత్యంత ఘనంగా జరిగింది. గంగారం,చందానగర్ లోని హోప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కోదండరామ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్,హోప్ ఫౌండేషన్ చైర్మన్,గోల్డ్ మ్యాన్ కొండ విజయ్ కుమార్ హాజరయ్యారు. ముఖ్య అతిథులు స్వయంగా రంగంలోకి దిగి నిరుపేదలకు,వృద్ధులకు, వికలాంగులకు ఆప్యాయంగా భోజనం వడ్డించారు. ఈ వారం 3500 మందికి పైగా కడుపునిండా భోజనం అందించారు. ఈ సందర్భంగా కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ... 2019లో మొదలైన మా అన్నదాన ప్రయాణం నేడు 205వ వారానికి చేరుకోవడం అదృష్టంగా భావిస్తున్నా. 'ఆకలితో ఎవరూ నిద్రపోకూడదు' అనే సంకల్పంతో ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని ఆపకుండా చేస్తున్నాం. ఎలాంటి విరాళాలు తీసుకోకుండా సొంత ఖర్చులతో 3500 మందికి అన్నం పెట్టగలగడం దేవుడిచ్చిన వరం. సేవే మన ధర్మం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు,వాలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, చందానగర్ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటర్ల హక్కులు హరిస్తారా?

**కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై పడాల రాములు ఆగ్రహం**

**ఓటరు జాబితాలో అక్రమాలపై సమగ్ర విచారణకు డిమాండ్**

**చేవెళ్ల, అక్టోబర్ (ప్రజా జ్యోతి):** ఓటర్లకు తెలియకుండా ఓట్లు ఎలా తొలగిస్తారు? అర్హులైన వారి ఓటు హక్కును హరించే అధికారం ఎవరిచ్చారు? ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటు హక్కుతో చెలగాటమాడితే సహించేది లేదని డీసీసీ ఉపాధ్యక్షుడు పడాల రాములు అన్నారు. ఓటరు జాబితాలో అక్రమాలు, ఓట్ల తొలగింపుపై కేంద్ర ఎన్నికల సంఘం తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పడాల రాములు మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగా దేశంలోని ప్రతి పౌరుడికి ఓటు హక్కు లభించిందన్నారు. అలాంటి విలువైన హక్కును అర్హులైన ఓటర్లకు దూరం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఓటర్లకు సమాచారం ఇవ్వకుండా ఓటు హక్కును తొలగించడం సామాన్యుల ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం కలిగించడమేనని అన్నారు.

**అక్రమాలపై విచారణ జరపాలి**

ఓటరు జాబితాలో చోటుచేసుకున్న అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పడాల రాములు డిమాండ్ చేశారు. ఓటరు జాబితాలో తప్పులను గుర్తించి సరిదిద్దాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడాలని కోరారు. ఓటు హక్కును పరిరక్షించాల్సిన ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించి తన బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. హక్కుల పరిరక్షణకు పోరాటం ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా చూడాలని, ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తుందని పడాల రాములు స్పష్టం చేశారు.



# శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు బతుకమ్మ సంబరాలు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో శనివారం నుండి బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమయినాయి . శిల్పారామం లో ఉండే మహిళా సిబ్బంది బతుకమ్మ లను చక్కగా పేర్చి వచ్చిన సందర్శకులతో బతుకమ్మ ఆటను అడినారు. శనివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బెంగళూరు నుండి విచ్చేసిన పూర్ణిమ శిశయ్ బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.సంధ్య రాణి కోసూరు శిష్య బృందం భారతనాతి ప్రదర్శనలో పుష్పాంజలి,సప్త మాత్రికా స్వరూపం,నవదుర్గ రూపం,అష్ట లక్ష్మి స్తోత్రం, కృష్ణ లీలలు,మొదలైన అంశాలను కళాకారులూ శ్రీనిక, ఇషితా, రుత్విక,మనస్విని, అనిష్క, ఆద్య సర్వాణి, జోషిత, ప్రణవి, శ్రీహంసిని, సమన్విత, ప్రవీణ్ , ప్రశాంత్,కల్యాణి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు

# ఉత్తమ సామాజిక సేవలకు గుర్తింపుగా

**ముండ్లమూరి నాగూర్ రావుకి గౌరవ డాక్టరేట్ ప్రదానం**

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** సామాజిక సేవా రంగంలో విశేషమైన సేవలు అందిస్తూ నిరుపేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మదీనాగూడ మై హోమ్ జువెల్ నివాసి ముండ్లమూరి నాగూర్ రావుకి యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. సమాజ అభివృద్ధికి, మానవతా విలువల పరిరక్షణకు ఆయన అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ డాక్టరేటును శనివారం చెన్నైలోని కృష్ణ గాన సభా వేదికగా యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ వారు ప్రధానం చేసినారు నాగూర్ రావు సామాజిక సేవల్లో భాగంగా ఆకలితో ఉన్న పేదలకు అన్నదానం,ఉచిత ఆరోగ్య పరీక్షల నిర్వహణ, పేదలకు150 పైగా ఉచిత కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు సహకారం,పేద అనాథ విద్యార్థులకు విద్యా సహాయం, వృద్ధాశ్రమాలకు తోడ్పాటు వంటి సేవలు ప్రధానంగా ఉన్నాయి. సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా నిలుస్తూ, అవసరమైన వారికి సహాయం అందించడమే తన సేవా లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాగూర్ రావు మాట్లాడుతూ... నా సామాజిక సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్‌ను అందుకోవడం ఎంతో ఆనందంగా,గర్వంగా ఉంది.ఈ గౌరవాన్ని సమాజానికి, మానవాళికి అంకితం చేస్తున్నాను. పేదలకు ఆకలి నుంచి ఉపశమనం కల్పించడం, ఆరోగ్య సేవలు అందించడం,విద్యార్థులకు విద్యా అవకాశాల్లో సహకరించడం, వృద్ధులకు అండగా నిలవడం వంటి సేవలను మరింత నిబద్ధతతో కొనసాగిస్తాను.సమాజానికి సేవ చేయడమే నా జీవిత ధ్యేయం అని తెలిపారు.మానవ సేవే మాధవ సేవ సమాజ సేవే నా జీవిత ధ్యేయం అనే ఆశయంతో భవిష్యత్తులోనూ పేదలు,నిరుపేదలు మరియు అవసరంలో ఉన్నవారికి తన వంతు సహకారం అందిస్తానని నాగూర్ రావు తెలిపారు. ఈ గౌరవం తన సామాజిక సేవా ప్రయాణంలో మరింత బాధ్యతతో ముందుకు సాగేందుకు ప్రేరణనిస్తుందని ఆయన పేర్కొన్నారు.







# కాలభైరవ ఆలయంలో భాద్రపద మాస అమావాస్య ప్రత్యేక పూజలు



**ఉప్పల్, అక్టోబర్10, ప్రజా జ్యోతి :** ఉప్పల్ బాగాయత్ లో స్వయంభుగా వెలసిన కాల భైరవ స్వామి అలయం లో భాద్రపద మాస అమావాస్య సందర్భం గా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ ప్రత్యేక పూజలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు అనంతరము ఆలయ కమిటీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని శాలువాతో సన్మానం చేశారు. అనంతరం యాదాద్రి ఆలయ సభ్యులు మల్లయ్యను దేవాలయ కమిటీ సభ్యులు సన్మానం చేశారు,ఆలయ అర్చకులు వెంకటరమణ కన్నయ్య పంతులు భక్తులకు దేవుని ప్రసాదాలతో పాటు ఆశీర్వాదాలు అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాల భైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణల లో పాల్గొన్నారు.

# నింగికెగసిన దండోరా ఉద్యమ ధ్రువతార!

**జాతి కోసం పరితపించిన పోరాట యోధుడు.. బ్యాతల శివశంకర్‌ది చెరగని చరిత్ర!**

**ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ తరఫున కుటుంబానికి రూ.40 వేల ఆర్థిక సాయం**

**అంతిమయాత్రలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ**



**చేవెళ్ల, అక్టోబరు 10 (ప్రజా జ్యోతి):** మాదిగ జాతి ఆత్మగౌరవమే ఆశయంగా.. హక్కుల సాధనే లక్ష్యంగా.. దండోరా ఉద్యమమే ఊపిరిగా బతికిన పోరాట యోధుడు అర్ధంతరంగా తనువు చాలించారు. జాతికి అన్యాయం జరిగితే ప్రశ్నించే గొంతుకగా.. కార్యకర్తలకు అండగా నిలిచే నాయకుడిగా.. ఉద్యమ పిలుపు వినిపిస్తే ముందుండే సైనికుడిగా గుర్తింపు పొందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ గుండెపోటుతో మృతి చెందారు. ఆయన అకాల మరణంతో టంగుటూరు గ్రామం కన్నీటిపర్యంతమైంది. చేవెళ్ల ప్రాంత మాదిగ సమాజం ఓ నమ్మకమైన నాయకుడిని కోల్పోయింది. ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ నాయకులు కుటుంబానికి అండగా నిలిచారు. రెండు సంఘాల తరఫున రూ.40 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

**ఉద్యమమే ప్రాణం.. జాతి ప్రయోజనాలే పరమావధి!**

శివశంకర్ మాదిగకు ఉద్యమం ఓ కార్యక్రమం కాదు.. జీవిత లక్ష్యం. మాదిగ జాతి అభ్యున్నతి కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేశారు. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యమ కార్యాచరణలో చురుగ్గా పాల్గొంటూ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసేవారు. జాతి హక్కుల కోసం ఎక్కడ పోరాటం జరిగినా తనవంతు పాత్ర పోషించేవారు. సమస్య ఎక్కడుంటే అక్కడికి వెళ్లడం.. అన్యాయం కనిపిస్తే ప్రశ్నించడం.. బాధితులకు అండగా నిలవడం ఆయన నైజం. అందుకే ఉద్యమానికి అంకితమైన పోరాట యోధుడిగా గుర్తింపు పొందారు.

**అంచెలంచెలుగా ఎదిగి.. జిల్లా నాయకత్వం వరకు!**

సాధారణ కార్యకర్తగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం అంకితభావం, పట్టుదలతో జిల్లా స్థాయి నాయకత్వం వరకు సాగింది. ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి చేవెళ్ల నియోజకవర్గంలో సంఘం బలోపేతానికి కృషి చేశారు. గ్రామస్థాయిలో ఉద్యమాన్ని విస్తరించేందుకు, మాదిగలను సంఘటితం చేసేందుకు శ్రమించారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ జాతి సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉండేవారు. పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా భావిస్తూ జాతి సంక్షేమం కోసం నిరంతరం తపించారు.

**అంతిమయాత్రలో రాష్ట్ర అధ్యక్షుడు నరేష్ మాదిగ**

టంగుటూరు గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున సుమారు 4.30 గంటలకు గుండెపోటుతో శివశంకర్ మాదిగ మృతి చెందారు. ఆయన మరణవార్తతో గ్రామంలో విషాదం అలుముకుంది. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు పలువురిని కలచివేశాయి. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టంగుటూరుకు చేరుకుని భౌతికకాయానికి నివాళులర్పించారు. శివశంకర్ మాదిగ అంతిమయాత్రలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ పాల్గొని ఆయన మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. శివశంకర్ మాదిగ లేని లోటు తీర్చలేనిదని పేర్కొన్నారు. జాతి హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ తరఫున కుటుంబ సభ్యులకు రూ.40 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. దుఃఖంలో ఉన్న కుటుంబానికి సంఘం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

**మనిషి దూరమైనా.. పోరాట స్ఫూర్తి సజీవం!**

ఒక నాయకుడి మరణం ఓ కుటుంబానికే కాదు.. ఆయనను నమ్ముకున్న ఉద్యమ శ్రేణులకు, ఆయన అండగా నిలిచిన సమాజానికి తీరని లోటు. శివశంకర్ మాదిగ అకాల మరణం




అలాంటి విషాదాన్నే మిగిల్చింది. జాతి కోసం ఆయన పడిన తపన, హక్కుల కోసం వినిపించిన గళం, ఉద్యమానికి అందించిన సేవలు చిరకాలం గుర్తుండిపోతాయని నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులతోపాటు ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్యాతల శివశంకర్ మాదిగకు కన్నీటి నివాళులర్పించారు. జాతి కోసం జీవించారు.. హక్కుల కోసం పోరాడారు.. ఉద్యమమే ఊపిరిగా సాగి జ్ఞాపకమయ్యారు! దండోరా ఉద్యమ చరిత్రలో బ్యాతల శివశంకర్ మాదిగ ప్రస్థానం చిరస్మరణీయం.

# సర్ నమోదు పారదర్శకంగానే కొనసాగింది

**ఓటు నమోదు మన హక్కు బాధ్యత కూడా**

**ఇందిరానగర్ ఆరో నెంబర్ వార్డు కౌన్సిలర్ అనిల్ కుమార్**



**తాండూరు అక్టోబర్ 10 ప్రజా జ్యోతి :-** గత కొంతకాలంగా కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణలో భాగంగా సర్ నమోదు ప్రక్రియకు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అనిల్ కుమార్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డ్ నెంబర్ 6 లో ఉన్న ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఒక్కొక్కరికి రెండు ఓట్లు ఉన్న ఓటర్లలో ఒకరికి ఒక ఓటు మాత్రమే అనే నినాదం ఈ ప్రక్రియతో 100 శాతం సక్సెస్ అయిందని చెప్పారు.అదేవిదంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సర్ నమోదు విషయంలో ఏవిధమైన అవకతవకలు జరుగలేదని అంతా పారదర్శకంగానే కొనసాగిందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కొత్తగా నమోదైన ఓటర్లలో ఇదివరకు 2002 లో ఓటు హక్కు ఉన్న వారి కుటుంబ వివరాలను నమోదు చేయలని ఆదేశాలు సరైనవేనని గుర్తు చేశారు.ఓటు హక్కు పొందిన వారిలో గత 24 ఏళ్ల క్రితం ఉన్న కుటుంబ సభ్యుల సంబంధాలను ఆచరణలోకి తీసుకోవడంతోనే డబుల్ ఓటు ను నియంత్రించ గలిగారని చెప్పారు. ఇందులో సరైన ఆధారాలు లేకపోవడం మూలంగానే కొందరికి నోటీసులు జారీ చేసిన విషయం వాస్తవమని అట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సరైన ఆధారాలు బిఎల్ఓ కు అందజేయడంతో ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. అంతేకానీ సర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగానే కొనసాగుతుందని గుర్తు చేశారు. ఏ ఒక రాజకీయ పార్టీతో అధికార యంత్రాంగానికో మద్దతు ఇచ్చే విధంగా సర్ ప్రక్రియ లేదని చెప్పారు.

# అల్లాపూర్ గ్రామ అభివృద్ధే లక్ష్యం

**మురుగు కాలువలు, నీరు, విద్యుత్ సమస్యలకు పరిష్కారం**

**సర్పంచ్ యువ నాయకుడు జంగం వీరయ్య**



**బషీరాబాద్, అక్టోబర్ 10, ప్రజాజ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం అల్లాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని సర్పంచ్, యువ నాయకుడు జంగం వీరయ్య అన్నారు. గ్రామంలో మురుగు కాలువలు, తాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు. గ్రామంలో విద్యుత్ వోల్టేజ్ లేకుండా వాడవాడలో మురుగు కాలువల శుభ్రపరచడం దోమల మందు స్ప్రే చేయడం గ్రామంలో ప్రతి స్తంభానికి వీధిలైట్లు వేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేశామప్ప ప్రశాంత్ అంజిలప్ప రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పెద్దలకు బియ్యమిచ్చుడు..అనాదిగా వస్తున్న ప్రత్యేక సంప్రదాయం

**తలకొండపల్లి,అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని పల్లెల్లో శనివారం పెత్తర అమావాస్య (మహాలయ అమావాస్య) వేడుకలు ప్రజలందరూ ఘనంగా జరుపుకున్నారు.తెల్లవారుజామునే ఇంటిల్లిపాదీ తలస్నానాలు చేసి,పెద్దల ఫొటోకు బొట్టుపెట్టి,పక్కనే బియ్యం,పప్పు, చింతపండు, సాటలో మొక్కజొన్న కంకులు,పల్లీలు, దోసకాయలు పెట్టి,వారికి ఇష్టమైన పిండివంటలతో పెద్దల ఫొటోలకు పూలమాలలు వేసి వారికి ఇష్టమైన పండ్లు పలారాలు సమర్పించి పూజలు చేశారు.పూజ పూర్తయ్యే వరకు పిల్లలు ఏమీ తినకుండా ఉండి,చివరికి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఇంట్లో లేని పెద్దలను పేరుపేరునా తలుచుకుంటూ వారి జ్ఞాపకాల్లో మునిగిపోయారు.పల్లెల్లో తరతరాలుగా కొనసాగుతున్న 'పెద్దలకు బియ్యమిచ్చుడు' సంప్రదాయం మరోసారి కనువిందు చేసింది.

**అద్దంలో ఆత్మస్వరూపం:**

ఈ శనివారం మహాలయ అమావాస్య (పెత్తర అమావాస్య) కావడంతో తలకొండపల్లి మండలంలోని పల్లెల్లో ఈ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్నా,పల్లె సంస్కృతిలో ఈ ఆచారం తన విశిష్టతను నేటికీ నిలుపుకుంటోంది.ఫొటోలు లేని కాలంలో కొన్ని కుటుంబాల్లో పెద్దలకు ప్రతీకగా అద్దాన్ని నిలిపే సంప్రదాయం ఉండేది.ఇప్పటికీ కొన్ని ఇళ్లలో ఈ పద్ధతి కనిపిస్తుంది.

**సాటలో పల్లె పంటల పరిమళం:**



పెత్తర అమావాస్య సందర్భంగా పెట్టే 'సాట'లో కనిపించే పదార్థాలు పల్లె వ్యవసాయ జీవనాన్ని ప్రతిబింబిస్తాయి.మొక్కజొన్న కంకులు,పల్లీలు,దోసకాయలు,చింతపండును పెద్దలకు సమర్పిస్తారు.వీటిని గ్రామ పొరోహితుడికి,జంగమయ్య కుటుంబానికి లేదా శివాలయాల్లోని అర్చకులకు అందజేస్తారు.

**మహాలయం.. శ్రాద్ధ తర్పణాల పవిత్ర కాలం:**

మహా అంటే గొప్పది,ఆలయం అంటే నివాసం.పితృ దేవతలందరూ ఒక్కచోట చేరే పవిత్ర సమయమే మహాలయం.భాద్రపద పౌర్ణమి నుంచి అమావాస్య వరకు ఉన్న 15 రోజులను పితృపక్షాలు అంటారు.ఏడాదిలో ఏ రోజున శ్రాద్ధ కర్మలు చేయలేకపోయినా,ఈ అమావాస్య నాడు పితృదేవతలను తలచుకుని నువ్వులు,నీటితో తర్పణం వదిలి,పిండ ప్రదానం చేస్తే వారు సంతృప్తి చెందుతారని శాస్త్రాలు చెబుతున్నాయి.



**ఆధునికతలో మాసిపోని ఆనవాయితీ:**

పట్టణాలకు వలస వెళ్లిన యువత సైతం పెత్తర అమావాస్యకు సొంత ఊర్లకు చేరుకుని పెద్దలకు బియ్యమిచ్చే కార్యక్రమంలో పాల్గొంటున్నారు.ఇది కేవలం పూజ మాత్రమే కాదు,కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరే ఆత్మీయ వేడుకగా మారింది.సోషల్ మీడియా యుగంలోనూ ఈ సంప్రదాయం చెక్కుచెదరకుండా కొనసాగడం పల్లె ప్రజల సంస్కృతీ ప్రేమకు నిదర్శనం.

**దీవెనలే జీవన సాఫల్యం:**

సంపదలు,ఆస్తులు శాశ్వతం కాదు,పెద్దల ఆశీస్సులు,వారి జ్ఞాపకాలే శాశ్వతమని ఈ పండుగ చాటి చెబుతోంది.తమను పెంచి పెద్ద చేసిన తాతలు,తండ్రులను ఈ ఒక్క రోజైనా స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామ పెద్దలు అంటున్నారు.ఈ అమావాస్యతో పితృపక్షాలు ముగిసి,మరుసటి రోజు నుంచి దేవీ నవరాత్రులు ప్రారంభం కానున్నాయి.

# ఎర్రజెండాపై నమ్మకమే ఆర్టీసీలో గెలుపు.

**సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఉమామహేష్**

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి )** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘం ఏఐటీయూసీ బలపరిచిన ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6000 పైచిలుకు ఓట్లతో ఘన విజయం సాధించడం వెనకాల ప్రజలు మరియు కార్మికులు ఎర్రజెండాపై ఉన్న నమ్మకం సూచిస్తుందని రాబోవు రోజుల్లో కూడా ప్రజలు ఎర్రజెండా వైపే చూస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ జీడిమెట్ల డిపోలో జరిగిన విజయోత్సవ సభలో పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి జీడిమెట్ల, కూకట్పల్లి ,ఉప్పల్, చెంగిచెర్ల, కుషాయిగూడ డిపోలలో సిపిఐ బలపరిచిన ఎంప్లాయిస్ యూనియన్ బస్సు గుర్తు అత్యధిక మెజారిటీతో గెలిచిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులకు ఎన్ని ప్రలోభాల గురి చేసినప్పటికీ కార్మికులు ఎంప్లాయిస్ యూనియన్ ద్వారానే ఆర్టీసీ పరిరక్షణ అని అనుకోవడం వల్లే నేడు భారీ మెజార్టీతో గెలిచిందని ఇది నీతికి నిజాయితీకి మరియు అధికారం డబ్బు అహంకారానికి మధ్య జరిగిన పోరాటంగా కార్మికులు భావించారని ఇదే విజయం రాబోయే ఎన్నికల్లో కూడా కనిపిస్తుందని అన్నారు. పూర్తిగా తీసుకొని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన నాయకులను గెలిపించాల్సిందిగా కోరారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినంతవరకు ఎంప్లాయిస్ యూనియన్ మరియు జెఏసి చేసే అన్ని పోరాటాల్లో సిపిఐ కలిసి వస్తుందని ఆర్టీసీ కార్మికులకు ఎల్లవేళలా సిపిఐ తోడ్పాటు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డిపో యూనియన్ కార్యదర్శి డేనియల్ అధ్యక్షులు పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన



విజయోత్సవ సభలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, రాములు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,నాయకులు నరసింహ రెడ్డి, ప్రజెంట్ మండల అధ్యక్షులు బాబు, మహేందర్, బి ఎల్ నారాయణ ,బాలయ్య రాజేష్, కయ్యం, భాస్కర్, శేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కన్నీళ్లు పెట్టుకుంటున్న సిద్దాపూర్..

- కనికరించని ప్రభుత్వం..
- జేఏసీ ఆధ్వర్యంలో ఏడో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు..
- మా గోడు వినేదెవరు? అంటున్న జనం
- డంపింగ్ యార్డ్ పోరాట వ్యతిరేక పోరాట కమిటీ జేఏసీ చైర్మన్ రాంబాల్ నాయక్ ధ్వజం




**కొత్తూరు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా సిద్దాపూర్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఏడో రోజుకు చేరుకున్నాయి. జీవో 641 రద్దు చేయాలని, డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఇప్పటికే పలు దఫాలుగా నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. చలో కలెక్టరేట్, చలో ఎమ్మార్వో కార్యాలయం, చలో ఆర్డీఓ కార్యాలయం కార్యక్రమాలతో పాటు మంత్రులను కలిసి వినతులు సమర్పించింది. జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లింది. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన నిర్ణయం వెలువడకపోవడంపై జేఏసీ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడు రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వంలో చలనం లేదా ప్రజల గోడు వినేవారే లేరా? సిద్దాపూర్‌తో పాటు పరిసర 30 గ్రామాలు, తండాల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని జేఏసీ డిమాండ్ చేసింది. జిల్లా అధికారులు దీక్షా శిబిరాన్ని సందర్శించి ప్రజల అభ్యంతరాలను స్వయంగా తెలుసుకోవాలని, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఉద్యమానికి మద్దతుగా నిలిచి పరిష్కారానికి చొరవ చూపాలని కోరింది. ఇది రాజకీయాలకు సంబంధించిన పోరాటం కాదని, ప్రజల భవిష్యత్తును కాపాడుకునేందుకు జేఏసీ ఆధ్వర్యంలో సాగుతున్న ఉద్యమమని జేఏసీ చైర్మన్ రాంబాల్ నాయక్ స్పష్టం చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జీవో 641 రద్దుపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలి. లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని జేఏసీ నాయకులు రాజేందర్ రెడ్డి,బిచ్యా నాయక్, నరేందర్ రెడ్డి తెలిపారు. రైతులు, మహిళలు, యువకులు, ప్రజాస్వామికవాదులు పెద్దఎత్తున దీక్షా శిబిరానికి తరలివచ్చి సిద్దాపూర్ పరిరక్షణ ఉద్యమానికి మద్దతు తెలపాలని జేఏసీ పిలుపునిచ్చింది.ఈ దిక్షలో పాల్గొన్నవారు నరేందర్ రెడ్డి వేణు, వంశీచారీ, గోవర్ధన్ చారీ,భారత్,పవన్, నజీర్, మల్లేష్, మహేష్, చరణ్,ప్రశాంత్, లాల్ సింగ్,సంఘీభావం తెలిపిన వారు జేసీసీ చైర్మన్ రాంబాల్ నాయక్, సిద్దాపూర్ సర్పంచ్ బసు నాయక్,నరేందర్ రెడ్డి, బిచ్యా నాయక్, రాజప్ప,భారీ ఎత్తున్న మహిళలు తరలివచ్చి తదితరులు సంఘీభావం తెలిపే దీక్షకు మద్దతు తెలిపారు.

# పూల బతుకమ్మ.. ప్రకృతి ఆరాధనకు ప్రతీక!

**సంప్రదాయాల పరిరక్షణలో చిన్నారులదీ కీలక పాత్ర**

**రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చిన చిన్నారి**

**అబ్దుల్లాపూర్‌మెట్టు, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనకు ప్రతిబింబంగా నిలుస్తోంది. పూలనే దేవతగా భావించి, ప్రకృతిలో లభించే వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మలను పేర్చి భక్తిశ్రద్ధలతో పూజించడం తెలంగాణ ప్రజల ప్రత్యేకత. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని పెద్దలతోపాటు చిన్నారులు సైతం ఆసక్తిగా కొనసాగిస్తూ పండుగకు మరింత శోభను తీసుకొస్తున్నారు.

దసరా పండుగకు ముందు తొమ్మిది రోజులపాటు సాగే బతుకమ్మ వేడుకల్లో మహిళలు, యువతులు వివిధ రకాల రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను పేర్చుతారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో వాటిని ఆకర్షణీయంగా అలంకరించి, సాయంత్రం వేళల్లో కాలనీలు, వీధుల్లో ఒకచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, లయబద్ధంగా నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకుంటారు. చివరి రోజైన సద్దుల బతుకమ్మ సందర్భంగా సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, బతుకమ్మలను సమీపంలోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేస్తారు.

బతుకమ్మ పండుగ కేవలం ఆటపాటలకే పరిమితం కాకుండా ప్రకృతితో మానవుడికి ఉన్న అనుబంధాన్ని చాటిచెబుతుంది. స్థానికంగా లభించే పూలకు ప్రాధాన్యమివ్వడం, ప్రకృతిని గౌరవించడం, సమష్టిగా వేడుకలు నిర్వహించడం ఈ పండుగలోని ప్రత్యేకతలు. మహిళల మధ్య ఐక్యతను పెంపొందించడంతోపాటు కుటుంబాలు, సమాజంలో ఆనందోత్సాహాలను నింపుతుంది.

**చిన్నారుల్లోనూ సంప్రదాయాలపై ఆసక్తిలి**

పెద్దలు పాటిస్తున్న సంప్రదాయాలను చిన్నారులు సైతం ఆసక్తిగా నేర్చుకుంటూ ముందుకు తీసుకెళ్తున్నారు. శనివారం హయత్‌నగర్‌లోని ఓ ఇంట్లో అక్షిత అనే చిన్నారి వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మను ఆసక్తిగా పేర్చుతూ బతుకమ్మపై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ ఇలా కనిపించింది.పూలను అందంగా అమర్చి బతుకమ్మను రూపొందిస్తున్న ఆ చిన్నారి దృశ్యం పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. చిన్న వయసులోనే మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తి చూపడం విశేషం. ఇలాంటి వేడుకల ద్వారా భావితరాలకు తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని పరిచయం చేయడంతోపాటు ప్రకృతి పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేయవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# ఉప్పల్ మినీ శిల్ప?రమం బతుకమ్మ ఉత్సవాలు

**అలరించిన కూచిపూడి నృత్యం**





ఉప్పల్,అక్టోబర్ 9,ప్రజా జ్యోతి : ఉప్పల్ మినీ శిల్పారామం లో శనివారం నుండి బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభఓ, శిల్పారామం లో ఉండేయ్ మహిళా సిబ్బంది బతుకమ్మ లను పేర్చి చక్కగా వచ్చిన సందర్శకులతో బతుకమ్మ ఆటను ఆడినారు. శనివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా లహరి ఘంటసాల శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది . గణపతి తాళం, మూషికవాహం, నోటుస్వరం, బృందావన నిలయే,తిల్లాన, సతులారా, బొమ్మ బొమ్మ , మధురాష్టకం, అన్నయ్య సంకీర్తనలు మరెన్నో అంశాలను కళాకారులూ నిత్యా, తులసి, హరి నందన. ఉజ్వల, నైనికా, చిన్మయి, నివేదిత, భవ్య,ధృతి, రమ్య, మానస, మహాన్వి, మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

# మూసాపేట్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై స్థానికుల ఆందోళన



**కూకట్పల్లి అక్టోబర్ 10(ప్రజా జ్యోతి )** మూసాపేట్ సర్కిల్ పరిధిలోని మోతీనగర్ ప్రాంతం, స్నేహపురి కాలనీలో భారీ అక్రమ నిర్మాణం కొనసాగుతుండటంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణానికి సంబంధించిన నిబంధనలు పాటించకుండా రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, నిర్మాణ అనుమతులు మరియు భవన నిబంధనలను పరిశీలించాలని వారు కోరుతున్నారు. కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలకు నిర్మాణ పనుల వల్ల ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు ఉన్నప్పటికీ, అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసినప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని కోరుతున్నారు.

# అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొఠ్ర క్రాంతి రెడ్డి**

**షాద్ నగర్,కొత్తూరు దుర్గామాత యూత్ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేత**






**కొత్తూరు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొఠ్ర క్రాంతి రెడ్డి అన్నారు.నవరాత్రి వేడుకలు సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొఠ్ర క్రాంతి రెడ్డికి షాద్ నగర్,కొత్తూరు దుర్గామాత యూత్ సభ్యులు తప్పకుండా హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుర్గామాత ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ దుర్గామాత మండపాల యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పూల పండుగ బతుకమ్మ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీక!

**ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు**

**మాజీ జెడ్పీటీసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ**



**కొత్తూరు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని మాజీ జెడ్పీటీసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మండలంలోని ఆడపడుచులు అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పూలను పూజిస్తూ ప్రకృతిలోని అందాలను ఆరాధించడం, కుటుంబ సభ్యులు, స్నేహితులు ,సమాజంతో ఆనందాన్ని పంచుకోవడం ఈ పండుగ ప్రత్యేకత అని ఆమె పేర్కొన్నారు.తరతరాలుగా వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు.

# వెల్జాల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**తలకొండపల్లి,అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి,రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు.ఆది నుంచి తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి నిదర్శనంగా నిలుస్తున్న బతుకమ్మ పండుగకు వెల్జాల్ లో అపూర్వ ఆదరణ లభించింది.సాయంత్రం వేళ గ్రామ కూడలిలో మహిళలంతా ఒకచోట చేరి,చప్పట్లతో,పాటలతో సందడి చేశారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాడుతూ సంబరాల్లో మునిగిపోయారు.ఈ కార్యక్రమంలో తులసి,పావని,మౌనిక,లలితమ్మ,శివలీల,వరలక్ష్మి,మంజుల,ప్రశాంతి,సరస్వతి,కల్పన,అనంత లక్ష్మి,హారిణి,చిలకమ్మ, పి.భవాని, యాదమ్మ,కె.భవాని, సులోచన,రమ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగులకు సువర్ణం అవకాశం

**ఈ నెల 13న ఐక్యత ఫౌండేషన్ ద్వారా మెగా జాబ్ మేళా**

**చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగం.. ఐక్యత ఫౌండేషన్ సంకల్పం**

**ఉద్యోగం లేదని బాధపడుతున్నారా?.. ఐక్యత ఫౌండేషన్ మీ కోసమే!**

**చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ..ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ధికి సువర్ణావకాశం**

**తలకొండపల్లి,అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)** కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే మా ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఐక్యత ఫౌండేషన్ అండగా నిలిచి ఆమనగల్లు నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ,వారికి కార్పొరేట్ ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మరో బృహత్తరకార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక సహకారంతో,ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13న (మంగళవారం) ఆమనగల్లు పట్టణంలో ప్రతిష్ఠాత్మకంగా "25వ మెగా జాబ్ డ్రైవ్"నిర్వహించనున్నారు.తుక్కుగూడలోని ఒక ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం ఈ భారీ ఉపాధి మేళా జరగనుంది.స్థానిక హైదరాబాద్ రోడ్డులోని ఐక్యత ఫౌండేషన్ ప్రధాన కార్యాలయంలో ఈ నెల 13న ఉదయం 9:00 గంటల నుంచే ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు.పది, ఇంటర్,ఐటీఐ, డిప్లొమా,డిగ్రీ ఉత్తీర్ణులై,19 నుండి 32సంవత్సరాలలో పువయసున్న నిరుద్యోగ ˇయువతీ యువకులందరూ ఈ సువర్ణావకాశాన్ని ఉపయోగించుకోవాలని చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఉచిత భోజనం..ఉచిత బస్సు వసతి!గ్రామీణ ప్రాంత అభ్యర్థులపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఆకర్షణీయమైన జీతంతో పాటు పీ.ఎఫ్.ఈ.ఎస్.ఐ. వంటి వసతులుఉంటాయి. అంతేకాకుండా, కంపెనీకి రానుపోను కల్వకుర్తి, తలకొండపల్లి,మాడ్గుల ప్రాంతాల మీదుగా పూర్తి ఉచిత బస్సు సౌకర్యం,అలాగే విధి నిర్వహణలో ఉచిత భోజన వసతి కల్పిస్తుండటం విశేషం.కావలసిన పత్రాలు ఇవే.ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట విద్యార్హతల ఒరిజినల్



సర్టిఫికెట్లు (జిరాక్స్ సెట్లు),ఆధార్ కార్డ్,పాన్ కార్డ్,బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్ మరియు 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో నేరుగా హాజరుకావచ్చు.లేదా పోస్టర్‌లోని క్యూ.ఆర్. కోడ్‌ను స్కాన్ చేసి కూడా తమ పేర్లను ముందే నమోదు చేసుకోవచ్చు.మరిన్ని వివరాల కోసం ఆమనగల్లు (9440231537),తలకొండపల్లి (7780434424),కల్వకుర్తి (6300553467),కడ్తాల్ (9440526576),వెల్దండ (9848244119) నంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరడమైనది.నిరుద్యోగ నిర్మూలనకై నిరంతరం శ్రమిస్తూ,నిరుద్యోగుల పాలిట ఆశాదీపంగా మారిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది.

# పల్లె ప్రజలకు కార్పొరేట్ వైద్యం

**చేవెళ్లలో ఆర్ఎక్స్‌పర్ట్ డిజిటల్ ఈ-క్లినిక్స్ సేవలు**

**పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రం ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి**

**చేవెళ్ల అక్టోబర్ 10(ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఆర్ఎక్స్‌పర్ట్ సూపర్ స్పెషాలిటీ డిజిటల్ ఈ-క్లినిక్స్ ఆధ్వర్యంలో చేవెళ్లలో ఆరోగ్య అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి, సకాలంలో చికిత్స పొందేలా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ కె. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనారోగ్య సమస్యలు తీవ్రం కాకముందే ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.

**ఒకే చోట పలు వైద్య పరీక్షలు**

డిజిటల్ ఈ-క్లినిక్స్‌లో స్కాన్‌బో వైద్య పరికరాల ద్వారా వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బీపీ, గుండె స్పందన రేటు, సింగిల్ లీడ్ ఈసీజీ,



హార్ట్ రేట్ వేరియబిలిటీ, శ్వాస రేటు, రక్తంలో ఆక్సిజన్ స్థాయి, శరీర ఉష్ణోగ్రత, రక్తంలో గ్లూకోజ్ స్థాయిని పరీక్షించే సదుపాయాలు ఉన్నాయని వివరించారు. అవసరమైన వారికి పోర్టబుల్ ఎక్స్‌రే పరీక్షలు కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

**గ్రామీణులకు అందుబాటులో ఆధునిక వైద్యం**

డిజిటల్, రిమోట్ క్లినికల్ సేవల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సలహాలు, అవసరమైన పరీక్షలు అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. మల్టీ క్లినిక్, రంగారావు మెమోరియల్ క్లినిక్ పేర్లతో రెండు డిజిటల్ క్లినిక్ కేంద్రాలు సేవలందిస్తున్నాయని వెల్లడించారు. తక్కువ సమయంలో, అందుబాటు ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు ముందస్తు






ఆరోగ్య పరీక్షలు చేయించుకొని, వైద్యుల సూచనల మేరకు చికిత్స పొందాలని మరిన్ని వివరాలకు 7993328843 సంప్రదించాలన్నారు.

# కన్నుల పండువగా శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు

**నేటి నుంచి ఈనెల 20 వరకు ఉత్సవ వేడుకలు**

**వివిధ అలంకరణలలో దర్శనం ఇవ్వనున్న అమ్మవారు**

**సందేశాత్మక ఆనవాయితీ కొనసాగేలా శరన్నవరాత్రులు**

**ఆలయ ఫౌండర్ సదా వెంకట్**

**యాచారం, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** ఈ ఏడాది శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలను కన్నుల పండువగా కొనసాగించనున్నట్లు ఆలయ ఫౌండర్ సదా వెంకట్ తెలిపారు. నందివనపర్తిలో భక్తుల పాలిట కొంగు బంగారంగా వెలసిన జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఈనెల 11 నుంచి 20 వరకు శ్రీ



దేవి శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వెంకట్ తెలిపారు. అమ్మవారు 9 రకాల అలంకరణలలో దర్శనమిస్తారని తెలిపారు. ఈ నెల 14న మాతృమూర్తుల సామూహిక లలిత పారాయణం, సామూహిక బతుకమ్మ, అఖండ హారతి, 16న 108 మంది దంపతుల జంటలతో.మహా చండీ హోమం, సామూహిక అక్షరాభ్యాసం, అమ్మవారి ఉత్సవ ఊరేగింపు, 19న వాహన పూజలు, సంకల్ప ద్వజారోహణ, ఆయుధ పూజ, రాక్షస దహనం, నంది నాద క్షేత్రంలో పనిచేసే సఫాయి సిబ్బందికి సత్కారం ఉంటుందన్నారు. దేవి నవరాత్రి ఉత్సవాలు సందేశాత్మకంగా నిర్వహించే ఆనవాయితీని కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు పూజ్యశ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ దివ్య ఆశీస్సులతో కార్యక్రమాలు నిర్వహించ బడతాయని చెప్పారు. ఉత్సవాల్లో భక్తుల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

# బ్యాంక్ కాలనీ - రాఘవేంద్ర నగర్ కాలనీ బాక్స్ డ్రైన్ పనులు

**పర్యవేక్షిస్తున్న రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**

**ఉప్పల్,అక్టోబర్ 9, ప్రజా జ్యోతి :** బీరప్ప గడ్డ డివిజన్లోని బ్యాంక్ కాలనీ నుండి రాఘవేంద్ర నగర్ కాలనీ వైపు సుమారు 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను ఎం ఎం సి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కాంట్రాక్టర్ తో కలిసి పర్యవేక్షిస్తున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎంఎంసి ఏఈ రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ తో కలిసి బాక్స్ డ్రైన్ పనులను పర్యవేక్షించడం జరుగుతుందని బాక్స్ డ్రైన్ నిర్మాణ సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసుకుంటూ బాక్స్ ట్రైన్ పనులను కాంట్రాక్టర్ త్వరత గతిన పూర్తి చేస్తున్నాడని అదే విధంగా ఇంజనీరింగ్ విభాగం అధికారులు బాక్స్ డ్రైన్ పనులను తరచూ పర్యవేక్షిస్తూ పనులను వేగవంతం చేస్తున్నందుకు వారిని అభినందించారు. ఈ బాక్స్ డ్రైన్ పనులు పూర్తి అవ్వడంతో పిస్తా హౌస్ నుండి శ్రీనగర్ కాలనీ ఇరిగేషన్ నాలా వరకు వర్షపునీరూ పోవడానికి సులువుగా ఉంటుందని ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు.



ఇకపై ఎంత భారీ వర్షం వచ్చినా కూడా ఎక్కడ కూడా వర్షం నీరు రోడ్ల పైన ఆగకుండా ఈ బాక్స్ డ్రైన్ ద్వారా ఇరిగేషన్ నాలా వరకు చేరే విధంగా ఏర్పాటు చేశామని ఇక 50 సంవత్సరాల వరకు ఎటువంటి బాక్స్ డ్రైన్ అవసరం లేకుండా దీర్ఘకాలిక ప్రణాళికతో ఈ బాక్స్ డ్రైన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమం లో ఎం ఎం సి అధికారులు, కాంట్రాక్టర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, బాలకృష్ణ గౌడ్, ముద్దం శ్రీనివాస్



యాదవ్,శ్యామ్ మొదలగువారు పాల్గొన్నారు.

## గాజులరామారం 125వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని శంభీపూర్‌లో ఉన్న కార్యాలయంలో గాజులరామారం 125వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయ్ రామ్ రెడ్డిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి, కేక్ కట్ చేయించి



పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజలకు, పార్టీకి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విజయ్ రామ్ రెడ్డి కుటుంబ సభ్యులు,వాసాల బాలరాజ్, దానం శ్రీనివాస్ పటేల్, కార్తీక్ తేజ్ పటేల్, సాంబశివరెడ్డి, వాసాల సాయి తేజ, జి. అనిల్, జర్నలిస్ట్ కామేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రోత్సవ్ 2కే26

**మేడ్చల్, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** మేడ్చల్ పట్టణంలోని గాయత్రి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గాయత్రోత్సవ్ 2కే 26 కార్యక్రమాన్ని పట్టణంలోని ఓం శివ సాయి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల




యాజమాన్య సభ్యులు మాట్లాడుతూ గాయత్రీ కళాశాల లోని విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉన్నత ప్రమాణాలతో విద్యను అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి ఉన్నత విద్యకు వస్తున్న విద్యార్థులకు చేయూతనందిస్తూ బంగారు భవిష్యత్తుకు గాయత్రి కళాశాల బాసటగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గత సంవత్సరం వరకు కళాశాలలో ఉత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థిని విద్యార్థులను జ్ఞాపకాలతో సత్కరించారు. విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు శివ, గణేష్, శ్రీనివాస్ శర్మ, శ్రీనివాస్, కమలాకర్ రెడ్డి, దేవరాజ్, సత్యనారాయణ నరసింహారెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి పత్రిక మన బతుకమ్మ..

**మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 10 ప్రజాజ్యోతి:** తెలంగాణ సంస్కృతికి పత్రిక, మన ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని, గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి అన్నారు. తిరొక్క పూలను అందంగా పేర్చి ఆటపాటలతో పూలను పూజించే అపురూప వేడుక మన బతుకమ్మ పండుగ అని, రాయపోల్ గ్రామ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి కొనియాడారు. శనివారంతో మొదలయిన బతుకమ్మ వేడుకలను ఆడబిడ్డలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రజలందరికీ, ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు



## పూలను పూజించే ఏకైక పండుగ "బతుకమ్మ"

**ఆకిటి లిఖిత రెడ్డి**



**మేడ్చల్, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ అని మేడ్చల్ కు చెందిన గృహిణి ఆకిటి లిఖిత రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంతంలో మహిళలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా తొమ్మిది రోజులపాటు జరుపుకునే బతుకమ్మ సంబరాలలో మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా పూడూరు - కిష్టాపూర్ డివిజన్లోని ఉమా నగర్ కాలనీలో మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలలో మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభించి తొమ్మిది రోజులపాటు సంబరాలు చాలా ఆనందోత్సాహాల మధ్య అందరూ మహిళలు ఒకే చోట సామూహికంగా బతుకమ్మలను పేర్చి తెలంగాణ సాంస్కృతికి, జీవనశైలికి దగ్గరగా ఉండే పదాలతో పాటలు పాడుతూ బతుకమ్మను ఆడటం జరుగుతుందని ఆపిటి లిఖిత రెడ్డి తెలిపారు. తెలంగాణలోని ఆడపడుచులందరూ ప్రతిష్టాత్మకంగా బత్కరమ్మ సంబరాల్లో పాల్గొనడం జరుగుతుందని ఆకిటి లిఖితారెడ్డి అన్నారు.

# సాయి ప్రసాద్‌పై పెట్టిన కేసును వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదు

**తనపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ మానసిక వేదనకు గురిచేస్తున్నారు: బీజేపీ తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ పద్మిని**

**అల్వాల్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** బీజేపీ మాజీ కోశాధికారి సాయి ప్రసాద్ అలియాస్ టీమ్ సాయిపై తాను పెట్టిన కేసును ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని బీజేపీ తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ పద్మిని స్పష్టం చేశారు. కేసును ఉపసంహరించుకోవాలని తనపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని, సోషల్ మీడియా వేదికగా తనపై అసత్య ప్రచారాలు చేస్తూ మానసికంగా వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు.సాయి ప్రసాద్ డబ్బులు ఇవ్వడం ఆపినందుకే తాను ఆయనపై కేసు పెట్టానంటూ జరుగుతున్న ప్రచారాన్ని పద్మిని ఖండించారు. డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తిగా తనను చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని పేర్కొన్నారు. ఇతర రాజకీయ పార్టీల నుంచి తనపై ఎలాంటి ఒత్తిడి లేదని స్పష్టం చేశారు.సాయి ప్రసాద్ గతంలో ఇతర రాజకీయ పార్టీల నుంచి డబ్బులు తీసుకుని బీజేపీ ఓటమికి కారణమయ్యారని పద్మిని ఆరోపించారు. ఆయన వ్యవహారశైలిపై ఇప్పటికే పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశానని, ఈ విషయంపై అధిష్టానం విచారణ జరుపుతోందని తెలిపారు.అయితే, సాయి ప్రసాద్‌తో తనకు ఉన్న వివాదం పూర్తిగా వ్యక్తిగతమైనదని, దీనికి బీజేపీ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. తాను ఇప్పటికీ బీజేపీలో చురుకుగా పనిచేస్తున్నానని వెల్లడించారు.ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపిన పద్మిని, కేసును వెనక్కి తీసుకోవాలని తనపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా న్యాయపరమైన పోరాటం నుంచి వెనక్కి తగ్గబోనని ఆమె తేల్చిచెప్పారు. తనపై జరుగుతున్న అసత్య ప్రచారాలను నిలిపివేయాలని, ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించాలని ఆమె కోరారు.



# ఘనంగా అర్కెల కామేశ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ఎల్బీనగర్ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** మీర్పేట్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు యువజన నాయకుడు అర్కెల కామేశ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్స్ రాష్ట్ర అధ్యక్షులు మోహన నారాయణ గరుడ ఛానల్ అధినేత పద్మాకర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. వారు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను ఎన్నో జరుపుకోవాలని ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగాలని ఆయురారోగ్యాలతో ఉండాలని నిత్యం సేవ కార్యక్రమాలలో మమేకమై ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఈ సందర్భంగా అన్నారు

# ప్రకృతితో మమేకమై.. భక్తిశ్రద్ధలతో బతుకమ్మ సంబరాలు!

## మాధవ్ నగర్ కాలనీలో రంగురంగుల పూలతో బతుకమ్మల పేర్పు..



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)**
ప్రకృతిని పూజిస్తూ.. పూలలో దైవత్వాన్ని దర్శిస్తూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగను మాధవ్ నగర్ కాలనీలో మహిళలు,చిన్నారులు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని చంపాపేట్ డివిజన్ మాధవ్ నగర్ కాలనీలో శనివారం బతుకమ్మ వేడుకలు సందడిగా సాగాయి. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, కాలనీలోని బతుకమ్మలన్నింటినీ ఒకచోట చేర్చి మహిళలు సంప్రదాయబద్ధంగా పండుగను నిర్వహించారు. బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ, లయబద్ధంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం సమీపంలోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి గంగమ్మ ఒడికి చేర్చారు.

**ప్రకృతిని ఆరాధించే అపురూప పండుగ**

తెలంగాణలో బతుకమ్మ పండుగకు విశిష్టమైన స్థానం ఉంది. ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని, పూలలో దాగి ఉన్న జీవవైవిధ్యాన్ని, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను ఈ పండుగ చాటిచెబుతుంది. వర్షాకాలం ముగిసి చెరువులు, కుంటలు నీటితో కళకళలాడే సమయంలో ప్రకృతిలో సహజంగా లభించే తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మను పేర్చడం తెలంగాణ సంప్రదాయంలో ప్రత్యేకత. ప్రకృతి ప్రసాదించిన పూలను పూజిస్తూ, ప్రకృతికి కృతజ్ఞతలు తెలియజేయడం ఈ పండుగ వెనుక ఉన్న ప్రధాన భావన.

**మహిళల భాగస్వామ్యంతో సంప్రదాయాలకు జీవం**

బతుకమ్మ పండుగలో మహిళల పాత్ర అత్యంత కీలకం. ఇంటి పనులు, కుటుంబ బాధ్యతల మధ్య మహిళలందరూ ఒకచోట చేరి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందాన్ని పంచుకోవడం ఈ పండుగ ప్రత్యేకత. తరతరాలుగా వస్తున్న జానపద గీతాలు, ఆచారాలు, సంప్రదాయాలను మహిళలు తమ భాగస్వామ్యంతో భావితరాలకు అందిస్తున్నారు. కులమతాలకు అతీతంగా సామూహికంగా నిర్వహించే బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యతను, ఆత్మీయతను పెంపొందించడంతోపాటు తెలంగాణ ఆడపడుచుల సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయి.

**పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా బతుకమ్మ**

ప్రకృతి మనుగడకు పూలు, చెట్లు, నీరు, జీవవైవిధ్యం ఎంత అవసరమో బతుకమ్మ పండుగ గుర్తుచేస్తుంది. ప్రకృతిలో లభించే పూలను ఉపయోగించడం, చెరువులను జీవనాధారాలుగా భావించడం ద్వారా పర్యావరణం పట్ల గౌరవభావాన్ని పెంపొందిస్తుంది. పండుగ అనంతరం చెరువుల్లో పూలను నిమజ్జనం చేసే సంప్రదాయం ప్రకృతితో ముడిపడిన జీవన విధానాన్ని ప్రతిబింబిస్తుంది. అయితే చెరువుల పరిశుభ్రతను కాపాడుతూ, ప్లాస్టిక్, ఇతర కృత్రిమ పదార్థాలు నీటిలో కలవకుండా చూడటం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత.



మాధవ్ నగర్ కాలనీలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు, మహిళల ఐక్యతకు, ప్రకృతి పట్ల ప్రేమాభిమానాలకు అద్దం పట్టాయి. పూలను పూజిస్తూ ప్రకృతిని గౌరవించే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవనశైలిలో విడదీయలేని భాగమని మరోసారి చాటిచెప్పాయి.

# ఉప్పల్ భగాయత్‌లో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు





**ఉప్పల్, అక్టోబర్ 9, ప్రజా జ్యోతి :**ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా శనివారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఘనంగా ఏర్పాటు చేశారు, మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్ని అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొని తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మను ప్రకృతి పూల తో పేర్చి, బతుకమ్మ సాంప్రదాయ సాంస్కృతిక నృత్యాలు తో ఘనంగా వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భగయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో పాటు ఇక్కడ నివాసముండే కుటుంబాలు సైతం కార్యక్రమంలో పాల్గొన్నారు,

# మాదకద్రవ్యాలపై పోలీసుల ఉక్కుపాదం

## రూ.2 లక్షల విలువైన ఎండీఎంఏ డ్రగ్స్ పట్టివేత.. ఇద్దరు అరెస్ట్



**షాబాద్ అక్టోబర్ 10 ( ప్రజా జ్యోతి):** షాబాద్‌లో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు చర్యలు చేపట్టారు. షాబాద్ పోలీసులు, చేవెళ్ల జోన్ ఎస్ఓటీ బృందం సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో 13.97 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్ట్ చేశారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. అక్టోబర్ 9న అందిన విశ్వసనీయ సమాచారం మేరకు నాగర్‌కుంట చౌరస్తా సమీపంలోని టీ-టైమ్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించి మారమ్ వంశీ రెడ్డి (23), బీరా ప్రవీణ్ కుమార్ (28)లను అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ మీర్జాగూడలోని ఇంద్రారెడ్డి నగర్ కాలనీకి చెందినవారిగా గుర్తించారు. వారి వద్ద నుంచి డ్రగ్స్‌తో పాటు రెండు రెడ్‌మి మొబైల్ ఫోన్లు, ఒక కీప్యాడ్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో బెంగళూరుకు చెందిన స్టీఫెన్ వద్ద గ్రాముకు రూ.3 వేల చొప్పున సుమారు 14 గ్రాముల ఎండీఎంఏను రూ.42 వేలకు కొనుగోలు చేసినట్లు నిందితులు వెల్లడించారని పోలీసులు తెలిపారు. మోకిల, కోకాపేట, నానక్‌రామ్‌గూడ ప్రాంతాల్లో విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయించేందుకు డ్రగ్స్ తీసుకొస్తున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. పరారీలో ఉన్న స్టీఫెన్ కోసం గాలింపు చేపట్టారు. ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టం-1985లోని సెక్షన్ 8(సి) రెడ్‌విత్ 22(సి) కింద కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మాదకద్రవ్యాల అక్రమ విక్రయాల గురించి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని, సమాచారదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని అధికారులు కోరారు.

# సుర్‌మౌంట్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 9, ప్రజా జ్యోతి :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను ఉప్పల్‌లోని సుర్‌మౌంట్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం రంగురంగుల పూలతో కళకళలాడుతూ పండుగ శోభను సంతరించుకుంది.ఈ వేడుకలకు ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ పాటలు, ఆటలతో ఉత్సాహం గా సంబరాలుజరుపుకున్నారు తల్లిదండ్రులు సైతం వేడుకల్లో పాల్గొని కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చారు.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఇలాంటి వేడుకల ద్వారా భావితరాలకు మన సంస్కృతి గొప్పతనాన్ని పరిచయం చేయడంతో పాటు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవం, ఐక్యతా భావం పెంపొందుతాయని పేర్కొన్నారు.పాఠశాల డైరెక్టర్ శ్రావ్య రెడ్డి మాట్లాడుతూ, విద్యతో పాటు మన పండుగలు, సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలను విద్యార్థులకు పరిచయం చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మన సంస్కృతి పట్ల అవగాహనను పెంపొందిస్తాయి అని అన్నారు . విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడంతో సుర్‌మౌంట్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో సల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,నాని, మణి,పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం

## తండ్రిని చూసేందుకు వెళ్లి తిరిగిరాని సంతోష

## ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి



**చేవెళ్ల, అక్టోబరు 10(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం ఆలూర్ గ్రామానికి చెందిన ఎలివెర్తి సంతోష (35) అదృశ్యమైంది. తండ్రి అనారోగ్యంతో ఉన్నాడని, పరామర్శించి వస్తానని చెప్పి ఈ నెల 4న కౌకుంట్ల గ్రామానికి వెళ్లింది. ఆ తర్వాత తిరిగి రాకపోవడంతో ఆమె అత్త ఎలివెర్తి జంగమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాల ప్రకారం.. సంతోష అక్టోబరు 4న ఉదయం 10 గంటల సమయంలో తల్లిగారి ఊరైన కౌకుంట్లకు వెళుతున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్లింది. మరుసటి రోజు ఫోన్‌లో మాట్లాడినప్పుడు తండ్రి రెండు రోజులు ఉండమన్నట్లు తెలిపింది. ఆ తర్వాత ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో కుటుంబ సభ్యులు బంధువులు, తెలిసిన వారి వద్ద ఆరా తీశారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.ఆచూకీ తెలిస్తే చెప్పండి సంతోష వయస్సు 35 ఏళ్లు. ఎత్తు సుమారు 4.7 అడుగులు, చామన ఛాయతో ఉంటుందని పోలీసులు తెలిపారు. ఆమె భర్త ఎలివెర్తి నరేష్ మరణించారు. స్వగ్రామం ఆలూర్, చేవెళ్ల మండలం, రంగారెడ్డి జిల్లా. తెలుగు మాట్లాడుతుంది. ఆమె ఆచూకీ తెలిసినవారు చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**రూ.15 లక్షల అప్పులు.. చిట్టీల కిస్తీల భారం**

**గుండాలలో రైతు ఆత్మహత్యతో విషాదం**

**చేవెళ్ల అక్టోబర్ 10(ప్రజా జ్యోతి):** అప్పుల బాధతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుండాల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులకు అందిన ఫిర్యాదు ప్రకారం.. గ్రామానికి చెందిన కావలి విట్టలయ్య (51) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు భార్య మంగమ్మ, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుటుంబానికి సుమారు రూ.15 లక్షల అప్పులు ఉండటంతో వాటిని తీర్చేందుకు గ్రామంలో నెలవారీ చిట్టీలు వేసినట్లు తెలిసింది. అయితే చిట్టీలకు సంబంధించిన నెలవారీ డబ్బులు చెల్లించేందుకు నగదు సమకూరకపోవడంతో విట్టలయ్య గత మూడు రోజులుగా ఆందోళన చెందుతున్నట్లు భార్యకు చెప్పాడు. ఈ క్రమంలో అక్టోబరు 8న రాత్రి 10 గంటల సమయంలో డబ్బులు సమకూరడం లేదని బాధపడుతూ ఇంట్లో నుంచి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించాడు. భార్య అడ్డుకునే ప్రయత్నం చేసినా ద్విచక్ర వాహనంపై అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు వెతకగా వ్యవసాయ పొలం వద్ద వేపచెట్టుకు ఉరేసుకుని మృతి చెంది కనిపించాడు. తన భర్త అప్పుల బాధతోనే ఆత్మహత్య చేసుకున్నాడని, ఆయన మృతిపై ఎవరి మీదా అనుమానం లేదని భార్య మంగమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు తదుపరి చర్యలు చేపట్టారు.

# అల్వాల్ జ్యోతినగర్ కాలనీలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**బతుకమ్మ పాటలు, ఆటలతో సందడిగా మారిన కాలనీ.. పండుగ విశిష్టతపై అవగాహన**

**అల్వాల్, అక్టోబర్ 10 ప్రజా జ్యోతి** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను అల్వాల్‌లోని జ్యోతినగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. బతుకమ్మ చుట్టూ చేరిన మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు, నృత్యాలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలతో



జ్యోతినగర్ కాలనీ అంతా పండుగ శోభను సంతరించుకుంది. మహిళల ఆటపాటలు, ఆనందోత్సాహాల మధ్య వేడుకలు కన్నులపండువగా సాగాయి. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ, తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, ప్రకృతి ప్రేమకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి పూజించడం మన సంప్రదాయాల్లో భాగమని, తరతరాలుగా వస్తున్న ఈ సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. సంప్రదాయాలను కాపాడుతూ, భక్తిశ్రద్ధలతో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందని స్థానిక మహిళలు తెలిపారు. జ్యోతినగర్ కాలనీలో నిర్వహించిన ఈ వేడుకలు మహిళల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు, ఐక్యతాభావాన్ని చాటిచెప్పాయి.

# తెలంగాణ ఆడపడుచుల ఆటపాటల పండుగ బతుకమ్మ

**పూల పండుగతో పల్లెల్లో పండుగ శోభ**
**ఎంగిలి బతుకమ్మ వేడుకల్లో మహిళల కోలాహలం**
**తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి సంబరాలు**
**ఆటపాటలతో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు**

**మొయినాబాద్ : అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు ఆడపడుచుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ పండుగను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటున్నారు. ఎంగిలి బతుకమ్మతో ప్రారంభమైన మొదటి రోజు బతుకమ్మ సంబరాలతో పల్లెలు, పట్టణాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లిలో చిన్నారి బతుకమ్మ ఆడుతూ సందడి చేయగా, మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువతి సైతం బతుకమ్మ వేడుకల్లో పాల్గొని పండుగ ప్రత్యేకతను





చాటింది. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి మహిళలు వేడుకల్లో పాల్గొంటున్నారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఆటలాడుతున్నారు. మహిళల ఆటపాటలు, చిన్నారుల సందడి, పూల అందాలతో గ్రామాల్లో పండుగ శోభ సంతరించుకుంది. బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని నేటి తరం చిన్నారులకు పరిచయం చేస్తూ కుటుంబ సభ్యులు వేడుకల్లో భాగస్వాములవుతున్నారు. ప్రకృతితో మమేకమై, పూలను పూజిస్తూ జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి వైభవాన్ని మరోసారి చాటిచెబుతోంది.

# శనీశ్వర ఆలయనీ దర్శించుకున్న చేవెళ్లే ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రత్యేక పూజలు

**మోమిన్ పేట్, అక్టోబర్ 10, ప్రజా జ్యోతి:**మోమిన్ పేట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో శనివారం అమావాస్య సందర్భంగా శనీశ్వర ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. శనివారం అమావాస్య కావడంతో వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి శనీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి అనుగ్రహం తమ కుటుంబాలపై ఉండాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు.
ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య శనీశ్వర ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం అమావాస్య సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.
భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది
ఆలయానికి వచ్చిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని





భోజనం చేశారు. భక్తులకు అన్నదానం చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు. శనీశ్వర స్వామివారి దర్శనం, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి. ఈ కార్యక్రమంలో నవాబ్‌పేట్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ రాథోడ్ గీతా సింగ్, నవాబ్‌పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుగారి వెంకట్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**వికాస్ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు**

**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్10(ప్రజా జ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. మహాలయ అమావాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజులపాటు కొనసాగి సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ ఉత్సవాలు తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి నిదర్శనమని పేర్కొన్నారు.శనివారం వికాస్ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. బతుకమ్మ పాటలు, సంబరాలు తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపిరి పోశాయని, నేడు ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించడం మన సంస్కృతికి లభిస్తున్న గౌరవానికి నిదర్శనమని అన్నారు. సాధారణంగా పూలతో భగవంతుడిని పూజిస్తామని, బతుకమ్మ పండుగలో మాత్రం పూలనే దైవ స్వరూపంగా భావించి ఆరాధిస్తామని తెలిపారు. ప్రకృతి ప్రసాదించిన పూలు పర్యావరణ పరిరక్షణలోనూ, నీటి శుద్ధిలోనూ ప్రాధాన్యత కలిగి ఉన్నాయని వివరించారు. కళాశాల స్థాపించిన నాటి నుంచి గత 26 ఏళ్లుగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులకు విద్యాబోధనతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని, తద్వారా భావితరాలకు తెలంగాణ వైభవాన్ని అందించగలమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులు బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేశారు. కళాశాల ప్రాంగణం బతుకమ్మ పాటలతో, పూల అందాలతో పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు ఉమారాణి, వరలక్ష్మి, వనిత, అధ్యాపకులు ప్రభాకర్ రెడ్డి, రామచంద్రయ్య, నర్సింహులు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మద్దతుల పరమేశ్వర్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి





**ఉప్పల్,అక్టోబర్ 9, ప్రజా జ్యోతి:** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పరమేశ్వర్ రెడ్డి ని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి ఉప్పల్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# పెద్దల అమావాస్య సందర్భంగా తల్లిదండ్రుల సేవపై ఆధ్యాత్మిక సందేశం



**షాబాద్ అక్టోబర్ 10 ( ప్రజా జ్యోతి )** పెద్దల అమావాస్య సందర్భంగా షాబాద్ మండలం నాగర్‌గూడ గ్రామంలో పితృదేవతలను స్మరించుకుంటూ ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. తల్లిదండ్రులను ప్రేమతో చూసుకుంటూ, వారు జీవించి ఉన్నప్పుడే గౌరవించి సేవ చేయాలని గొల్లపల్లి అంజిరెడ్డి పిలుపునిచ్చారు. పూర్వీకులు అందించిన సంప్రదాయాలను కాపాడుకుంటూ, కుటుంబ విలువలను భావితరాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని పితృదేవతలను స్మరించుకున్నారు.

# శ్రీకృష్ణ నామస్మరణతో ఆధ్యాత్మిక కార్యక్రమం



**షాబాద్ అక్టోబర్ 10 ( ప్రజా జ్యోతి )** షాబాద్ మండలం నాగర్‌గూడ శ్రీకృష్ణ మందిరంలో భజన సంకీర్తనలు, శ్రీకృష్ణ నామస్మరణతో ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు. హరే కృష్ణ, హరే రామ నామజపంతో మందిరం భక్తిమయంగా మారింది. ఈ సందర్భంగా గొల్లపల్లి అంజిరెడ్డి మాట్లాడుతూ... తల్లిదండ్రులను గౌరవించి, వారు జీవించి ఉన్నప్పుడే ప్రేమతో సేవ చేయాలని సూచించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను నేటి యువత తెలుసుకోవాలని మార్గదర్శనం చేశారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తుల కంటే ముఖ్యంగా మన సంస్కృతి సంప్రదాయాలు నేర్పించాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో ఆధ్యాత్మిక ఉపన్యాసాలు భగవద్గీత పారాయణం సత్సంగ కార్యక్రమాలను, భక్తి మార్గాలను వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షుడు రఘునాథరావు బాబా, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అంజిరెడ్డి, మందిర నిర్మాణ దాత తాళ్ల శ్రీనివాస్ గౌడ్ భజన భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఏపీఎల్‌లో మైటీ మరాఠాస్ ఘన విజయం



**హైదరాబాద్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) :** ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) రెండో సీజన్‌లో మైటీ మరాఠాస్ తొలి విజయాన్ని నమోదు చేసింది. పీపుల్స్ ప్లాజాలో శనివారం జరిగిన మ్యాచ్‌లో చోళ చీఫ్స్‌ను 6-0తో చిత్తు చేసింది. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓడిన మరాఠాస్‌కు ఈ విజయం ఊరటనిచ్చింది. జట్టు కెప్టెన్ మైక్ ష్లోజర్ ఆరు బాణాలతోనూ 10 పాయింట్లు సాధించి సత్తా చాటగా, భారత స్టార్ ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్ కీలక సమయంలో రాణించాడు. తొలి సెట్‌ను 74-73తో, రెండో సెట్‌ను గెలుచుకుని 4-0 ఆధిక్యంలోకి వెళ్లిన మరాఠాస్, మూడో సెట్‌ను 74-72తో కైవసం చేసుకుని మ్యాచ్‌ను ముగించింది. చోళ చీఫ్స్ తరఫున తానిపర్తి చికిత, దీపికా కుమారి, మార్కస్ డిఅల్మేడా ఆశించిన స్థాయిలో రాణించలేక పోయారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

